ప్రజాశక్తి

బుధవారం 24 ఏప్రిల్ 2024 | 8 పేజీలు



కర్నూలు

నంద్యాల

రెండో సారీ వారి మధ్యే

- ఆళ్లగడ్డలో తలపడుతున్న అఖిలప్రియ, బ్రిజేంద్రారెడ్డి
- కాంగ్రెస్ నుంచీ పోటీ
- 8 సార్లు భూమా, 6 సార్లు గంగుల కుటుంబ సభ్యుల విజయం

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో రసవత్తర పోటీ సాగనుంది. రెండో సారి అదే ప్రత్యర్థులు తలపడనున్నారు. టిడిపి నుంచి మాజీ మంత్రి అఖిలప్రియ, వైసిపి నుంచి గంగుల బ్రిజేంద్రారెడ్డి పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ నుంచి బి.హుసేన్ బాషా బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ 8 సార్లు భూమా కుటుంబ సభ్యులు, 6 సార్లు గంగుల కుటుంబ సభ్యులు విజయం సాధించారు..

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పునర్విభజన తరువాత నియోజకవర్గంలో ఆళ్లగడ్డ, చాగలమర్రి, రుద్రవరం, సిరివెళ్ల మండలాలు అలాగే కొనసాగుతున్నాయి. పునర్విభజనలో రద్దయిన కోవెలకుంట్ల నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలు కొత్తగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చేరాయి. తుది ఓటర్ల జాబితా ప్రకారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2,30,914 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,14,311 మంది పురుష ఓటర్లు, 1,16,589 మంది మహిళా ఓటర్లు, 14 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో రసవత్తర పోటీ సాగనుంది. రెండో సారి అదే ప్రత్యర్థులు తలపడనున్నారు. టిడిపి నుంచి మాజీ మంత్రి అఖిలప్రియ, వైసిపి నుంచి గంగుల బ్రిజేంద్రారెడ్డి పోటీ పడుతున్నారు. గత ఎన్నికల్లోనూ వారి మధ్యే పోటీ సాగింది. ఈ సారి కాంగ్రెస్ నుంచి బి.హుసేన్ బాషా బరిలో ఉన్నారు.

2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియపై వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి 35,613 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన గంగుల ప్రభాకర్‌రెడ్డిపై వైసిపి అభ్యర్థి శోభానాగిరెడ్డి 17,928 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదే సంవత్సంలో రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఆమె కుమార్తె భూమా అఖిలప్రియ వైసిపి నుంచి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2016లో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున పోటీ చేసిన శోభానాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాప్‌రెడ్డిపై గెలుపొందారు. జగన్మోహన్‌రెడ్డి వైసిపి పెట్టిన తరువాత ఆ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలంతా రాజీనామా చేసిన ఉప ఎన్నికలకు వెళ్లిన నేపథ్యంలో ఆళ్లగడ్డలోనూ ఉప ఎన్నిక జరిగింది. అందులో గంగుల ప్రభాకర్‌రెడ్డిపై శోభానాగిరెడ్డి విజయం సాధించారు. 1967 నుంచి ఆళ్లగడ్డలో మూడు కుటుంబాల మధ్యే పోటీ జరుగుతుండటం విశేషం. గంగుల, ఎస్‌వి, భూమా కుటుంబాలే అత్యధిక కాలం ఇక్కడ ప్రాతినిధ్యం వహించాయి. 1967లో ఎస్‌వి.సుబ్బారెడ్డిని గంగుల తిమ్మారెడ్డి ఓడిస్తే, తిరిగి 1972లో తిమ్మారెడ్డిని సుబ్బారెడ్డి ఓడించారు. 1978లో మళ్లీ తిమ్మారెడ్డి గెలిచారు. తిమ్మారెడ్డి ఆకస్మిక మరణం తరువాత ఆయన కుమారుడు గంగుల ప్రతాప్‌రెడ్డి

వార్త 3లో

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్

పాణ్యం అభివృద్ధికి

సిపిఎంను గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో డి.గౌస్ దేశాయి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గ అభివృద్ధి సిపిఎం గెలుపుతోనే సాధ్యమని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయి అన్నారు. మంగళవారం షరీన్‌నగర్, గట్టయ్యనగర్, పార్వతినగర్‌లో కాంగ్రెస్, సిపిఐ బలపరిచిన పాణ్యం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధి గత పదిహేను ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ప్రజలకు కనీసం తాగునీరు అందించలేని ఈ అసమర్థ పాలకులను ఓడించాలన్నారు. నిత్యం ప్రజల అభివృద్ధిని కాంక్షించే సిపిఎంను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలను చిత్తుగా ఓడించాలని కోరారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. సామాన్య ప్రజలపై భారాలు వేసి కార్పొరేట్లకు భాగాలు పంచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిపిఎం పెద్ద ఎత్తున పోరాడుతుందని గుర్తు చేశారు. ఇంటి పన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను, ఆఖరికి చెత్త పన్నును వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యాలు, దోపిడీలు చేసే నాయకులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్ర యువజన నాయకులు జి.రామన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ, జిల్లా నాయకులు ఆనంద్ బాబు, లింగన్న, నగేష్, యేసు, వర్మ, శంకర్, గురు స్వామి, భీసన్న, మస్తాన్, అబ్దుల్లా, రాఘవేంద్ర, రంగప్ప, గోవర్ధన్, హుస్సేన్, ఎన్‌జి.కృష్ణ, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

మే 5 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మే5 నుండి8 తేదీల్లో నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ, హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్‌డాక్టర్ జి.సృజన ఆదేశించారు. మంగళవారం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి నియోజకవర్గాల వారీగా ఎంతమంది ఉన్నారనే వివరాలను బట్టి ఎన్నికౌంటర్లు ఏర్పాటు చేస్తే పకడ్బందీగా ఫెసిలిటేషన్ సెంటర్లు నిర్వహించవచ్చుననే దాని మీద మాక్ డ్రిల్

వార్త 3లో

ఐదో రోజు నామినేషన్ల జోరు

- కర్నూలు జిల్లాలో 27, నంద్యాల జిల్లాలో 39 దాఖలు

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి నంద్యాల అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి ఆలూరు అభ్యర్థి బుసినే విరుపాక్షి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న టిడిపి కర్నూలు అభ్యర్థి టిజి.భరత్

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ ఆదోని అభ్యర్థి రమేష్ యాదవ్

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ బాష

నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఐదో రోజూ నామినేషన్ల జోరు కొనసాగింది. మంగళవారం కర్నూలు జిల్లాలో 27, నంద్యాల జిల్లాలో 39 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు జిల్లాలో కర్నూలు పార్లమెంట్ స్థానానికి 3, అసెంబ్లీ స్థానాలకు 24 నామినేషన్లు దాఖలయ్యాయి.

వార్త 3లో

వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎన్.శమంతకమణి

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కరాటే, తైక్వాండో సాధన చేయాలి : ఎన్.శమంతకమణి

ప్రజాశక్తి -కర్నూలు జిల్లా పరిషత్

తైక్వాండో క్రీడాకారుల వేసవి శిక్షణ శిబిరాన్ని నగరూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నగరూరు శమంతకమణి ప్రారంభించారు. కొండారెడ్డి బురుజు సమీపంలోని పార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడారు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో ఉదయం 6 నుండి 8 వరకు సాధన చేయాలని, విద్యార్థి తల్లిదండ్రులు ఎండకు పంపకూడదని విద్యార్థులు మజ్జిగ టెంకాయ పాలు, నీళ్లు ఎక్కువ తీసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో సాధన చేయాలన్నారు. తల్లిదండ్రులు చదువుతోపాటు క్రీడలు, వివిధ సస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సాహించాలన్నారు. టైక్వాండో క్రీడ ఆత్మ రక్షణతో పాటు ఆరోగ్యంగా ఉండి చురుకుదనంతో చదువుల్లో రాణిస్తారని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంలో దాదాపు30 మంది దాకా శిక్షణ పొందుతున్నారు.శిక్షణ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు.కర్నూలు జిల్లా జాయింట్ సెక్రెటరీ టి.వెంకటేశ్వర్లు, జూనియర్ మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రమణీయం పడమట ఆంజనేయుడి రథోత్సవం

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్‌లో పడమట ఆంజనేయస్వామి రథోత్సవం మంగళవారం రమణీయంగా సాగింది. గుడి దగ్గరినుండి బస్టాండ్ శివాలయం వరకు సుమారు కిలోమీటర్ పైగా రథోత్సవం సాగగా భక్తుల కోలహలం నెలకొంది. భక్తులను, సందర్శకులను అదుపుచేయుటలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

కట్నం వేధింపులతో మహిళ మృతి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కట్నం వేధింపులతో మహిళ మృతిచెందినట్లు మూడవ పట్టణ సిఐ డి మురళీధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూల్ నగరం గణేష్ నగర్ కు చెందిన పెరుమాళ్ళ విజయ తన భర్తయిన దేశపోగు రమేష్, అత్తమామలు దేశపోగు కాంతమ్మ, దేశపోగు నారాయణ చాలాకాలంగా వరకట్నం కోసం వేధిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున రెండున్నర గంటలకు సమయంలో తన ఇంటిలో ఫ్యాన్ కుక్కి వేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి పెరుమల నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

ఇంతియాజ్‌నుసన్మానిస్తున్న 7వ వార్డు ప్రజలు

ఇంతియాజ్ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

ఇంటింటికి ఇంతియాజ్ కార్యక్రమంలో భాగంగా నేడు కర్నూలు నగరంలోని 7వ వార్డు, మేదర వీధి నందు కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి .ఇంతియాజ్ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పేద వారికి విదేశీ విద్య అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని, ఇలాంటి మరిన్ని పతకాలు రావాలంటే కచ్చితంగా ఫ్యాన్ గుర్తుకు వోటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఐసిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

లివర్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

ప్రపంచ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నలిని మోహన్ గూడ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని ప్రపంచ ఖ్యాతి చెందిన గ్యాస్ట్రో ఎంటర్ లిస్ట్ డాక్టర్ నలిని మోహన్ గూడా అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్యాస్ ఎంట్రాలజీ విభాగం సెమినార్ హాల్లో లివర్‌పై అవగాహన కార్యక్రమం అడిషనల్ డిఎంఇ సూపరింటెండెంట్ డాక్టర్ వి వెంకటరంగా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగానికి కె ఎంసి పూర్వపు విద్యార్థి, ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నలిని మోహన్ గూడ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాన్ని సందర్శించారు. అనంతరం గ్యాస్ట్రో ఎంటరాలజీలోని లేటెస్ట్ డెవలప్‌మెంట్ , లివర్ డిసీస్‌పై అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ సెమినార్ హాల్లో అరుదైన (లేటెస్ట్‌గ్యాస్ట్రోఎంటరాలజీ) ప్యాంక్రియాటిక్ పిత్తాశయ లివర్ కేసులపై వైద్య అధ్యాపకులు , వైద్య విద్యార్థులతో కలిసి ఉపన్యాసం చేసినట్లు డాక్టర్ వెంకట రంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో అరుదైన గ్యాస్ట్రో ఎంటర్రాలజీ కేసులపై పలువురు వైద్యులతో సలహాలు సూచనలు తెలిపారు. ఆసుపత్రిలో గతంలో రూ. ఐదు లక్షల విలువ గల వైద్య పరికరాలు గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి అందించినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా

విచ్చేసిన ప్రసిద్ధ చెందిన అంతర్జాతీయ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నళిని మోహన్ గూడాని ఘనంగా శాలువాతో సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి, కెఎంసి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీబాయి, ఎండోక్రైనాలజీ హెచ్ఓ డి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ రామచంద్రనాయుడు, సి ఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్

తెలుగుదేశం పార్టీలో చేరిన ధర్మపేట మహిళలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ పిలుపునిచ్చారు. మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో ధర్మపేట ప్రాంతానికి చెందిన టిడిపి నాయకుడు తిమ్మప్ప ఆధ్వర్యంలో మహిళలు, యువకులు భారీగా తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. టిజి భరత్ వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ వైసిపి పాలన మళ్లీ రాష్ట్రానికి వద్దన్నారు. పొరపాటున ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే ఘోరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలే ఉన్నాయన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని టిజి భరత్ పేర్కొన్నారు. కర్నూల్లో 40 ఏళ్లుగా ప్రజాసేవలోనే ఉన్నట్లు ఆయన చెప్పారు. తనను గెలిపిస్తే ప్రజలకు ఐదేళ్లపాటు మంచి పాలన అందిస్తానన్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

టిజి భరత్ సమక్షంలో టిడిపిలో చేరిన మహిళలు

తమ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఐదేళ్లలో పేదలకు ఇల్లు, ఇళ్ల పట్టాలు అందజేస్తామని తెలిపారు. ఇవన్నీ సక్రమంగా అందాలంటే తనలాంటి సరైన నాయకుడు ఎమ్మెల్యేగా ఉండాలని టిజి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, టిడిపి నాయకులు సురేంద్ర పాల్గొన్నారు

సిపిఎం గెలిపుతోనే నగర అభివృద్ధి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

ప్రజా ఆశీర్వాదంతో కోడుమూరు ఎమ్మెల్యేగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ గెలుపు ఖాయమని కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలో ప్రచారం నిర్వహించి, ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్‌ను బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బివై రామయ్య ను గెలిపించాలని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేదవారికి అందాయని, కులాలకు, మతాలకు తావివ్వకుండా అందరికి మేలు చేసిన ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని అన్నారు. వద్దులకు, వికలాంగులకు నేరుగా ఇంటికి పెన్షన్లు అందిస్తుంటే చంద్రబాబు కుట్రచేసి పెన్షన్ దారులు కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేసిన చంద్రబాబు, తన కూటమికి డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా రానున్నది జగనన్న ప్రభుత్వమే అని, మళ్ళీ సీఎంగా జగనన్న కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.. కోడుమూరు నియోజకవర్గం మళ్ళీ వైసిపి పార్టీ జెండా ఎగరబోతుందని అన్నారు..రానున్న మే13న జరిగే ఎలక్షన్ లో ప్రజలంతా రెండు

వికలాంగునితో డాక్టర్ సతీష్

ఓట్లు వైసిపి పార్టీకి వేసి ఎమ్మెల్యే గా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీగా బివై రామయ్యను గెలిపించాలని కోరారు,

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలి

ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

ప్రజాశక్తి-పత్తికొండ

ముస్లిములకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేస్తామంటున్న బిజెపితో జత కట్టిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటీ శ్రీదేవి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా పిలుపునిచ్చారు. మంగళవారం పత్తికొండ షాదిఖానాలో వక్ఫ్ బోర్డ్ మెంబర్ , టిఎండి హుస్సేన్ అధ్యక్షతన ముస్లింలతో సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలుసుకున్న చంద్రబాబు కేసుల నుండి బయటపడేందుకే బిజెపితో జత కట్టారని ఎమ్మెల్సీ ఇషాక్ ఎద్దేవా చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, రాజకీయంగా ముస్లింలు ఎదుగుదలకు ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీదేవి కొనియాడారు. జగనన్నతో ఒంటరిగా పోరాడలేక బిజెపితో జత కట్టిన బాబుకు బుద్ధి చెప్పాలని, పల్లెటూర్ల మొహమే చూడని పవన్ కళ్యాణ్‌కు ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పత్తికొండలో ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుతోపాటు, ముస్లింల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీదేవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి

ముస్లిము మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవి

నాగరతమ్మ , కర్నూలు జిల్లా ముస్లిం మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ షేక్ హాఫీజ్ మహమ్మద్ ఇలియాజ్ బాష, పత్తికొండ ఎంపిపి నారాయణదాసు, జిల్లా మైనార్టీ నాయకులు, కో ఆప్షన్ మెంబర్లు, మైనార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లు, ముస్లిము మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఐదో రోజు నామినేషన్ల జోరు

- కర్నూలు జిల్లాలో 27, నంద్యాల జిల్లాలో 39 దాఖలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఐదో రోజు నామినేషన్ల జోరు కొనసాగింది. మంగళవారం కర్నూలు జిల్లాలో 27, నంద్యాల జిల్లాలో 39 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు జిల్లాలో కర్నూలు పార్లమెంట్ స్థానానికి 3, అసెంబ్లీ స్థానాలకు 24 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు పార్లమెంట్ స్థానానికి ఆల్ పీపుల్స్ పార్టీ తరపున తరిగోపుల రాజబాబు, స్వతంత్ర అభ్యర్థులుగా కోదండ, కె.శంకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి టిడిపి తరపున టిజి.భరత్, టిజి.శిల్ప, సమాజ్‌వాదీ పార్టీ తరపున గౌతం కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ తరపున షేక్ మాలిక్ బాషా, బిఎస్‌పి తరపున జి.అరుణ కుమార్, పాణ్యం నియోజకవర్గానికి బిఎస్‌పి తరపున దాసరి రామశేషయ్య, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున బత్తుల చిన్నయ్య, వైసిపి తరపున కాటసాని రాంభూపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. పత్తికొండ అసెంబ్లీకి బిసివై పార్టీ తరపున మిద్దె వెంకటేశ్వర్లు, కోడుమూరు అసెంబ్లీకి జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ తరపున పోలుదాసరి అయ్యస్వామి, స్వతంత్ర అభ్యర్థులుగా కె.చంద్రశేఖర్, బి.భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మిగనూరు అసెంబ్లీకి కాంగ్రెస్ తరపున ఖాసింవలీ, బిఎస్‌పి తరపున కె.రాఘవేంద్ర, ఆదోని అసెంబ్లీకి వైసిపి తరపున వై.సాయి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ తరపున రమేష్, స్వతంత్రులుగా వడ్డే ఉరుకుందు, కె.రంగన్న, కె.భాగ్యలక్ష్మి, ఆలూరు అసెంబ్లీకి బిఎస్‌పి తరపున హరిజన రామలింగయ్య, వైసిపి తరపున బుసినే విరూపాక్షి, బుసినే రామాంజినమ్మ, కాంగ్రెస్ తరపున ఎ.నవీన్ కిషోర్ నామినేషన్ దాఖలు చేశారు. నంద్యాల జిల్లాలో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి నలుగురు అభ్యర్థులు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 35 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా రెడ్డి పోగు విజయభాస్కర్, బి.వెంకటేశ్వర్లు, చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరపున ఉప్పు సుబ్బరాయుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జె.లక్ష్మీ నరసింహ యాదవ్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆళ్లగడ్డ అసెంబ్లీకి బహుజన సమాజ్ పార్టీ తరపున వరికుటి హన్నమ్మ, స్వతంత్ర అభ్యర్థులుగా మరియదాస్, కె.చంద్రశేఖర్ రెడ్డి, టి.ఎ.నరసింహ రావు, కాంగ్రెస్ పార్టీ తరపున బి.హుస్సేన్ బాష, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎం.చెన్నయ్య, శ్రీశైలం అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా పెద్దిరెడ్డి గంగాధర్ రెడ్డి, మునగాల నాగ మల్లికార్జునరెడ్డి, పి.ఇలియాస్, వైసిపి తరపున శిల్పా చక్రపాణి రెడ్డి, జైభారత్ నేషనల్ పార్టీ తరపున సయ్యద్ మహ్మద్ సికిందర్ బాష, కాంగ్రెస్ పార్టీ తరపున అజర్ సయ్యద్ ఇస్మాయిల్ నామినేషన్లు దాఖలు చేశారు. నందికొట్కూరు అసెంబ్లీకి జై భారత్ నేషనల్ పార్టీ తరపున బోరెల్లి వెంకట రాముడు, వైసిపి తరపున కాటం వెంకటరమణ, భారత చైతన్య యువజన పార్టీ తరపున చిమ్మె వెంకటరమణ, సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున షాబోలు లింకన్ రాజు, నంద్యాల అసెంబ్లీకి వైసిపి తరపున శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ తరపున ఐ.జె. వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ తరపున యాపరాళ్ల లక్ష్మీనరసమ్మ, యుగ తులసి పార్టీ తరపున సల్లా రమేష్, కాంగ్రెస్ పార్టీ తరపున గోపవరం గోకుల కృష్ణారెడ్డి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తరపున షేక్ అబ్బాస్, స్వతంత్ర అభ్యర్థులుగా డి. రామదాసు, డి రవికుమార్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తరపున షేక్ జాఫర్, ప్రజా అధికార పార్టీ తరపున జి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ తరపున జి స్వాతి రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. బనగానపల్లె అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా కేడం సుబ్బరాయుడు, గోపాజి సుబ్బరాయుడు, కాశిరెడ్డి రఘునాథరెడ్డి, గోగుల సుగుణమ్మ, పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, బహుజన సమాజ్ పార్టీ తరపున గుడి చెంచుగల చెన్నయ్య, డోన్ అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా ముత్యాల శివరామయ్య ఆచారి, భారత చైతన్య యువజన పార్టీ తరపున టి. బాలసుబ్బయ్య నామినేషన్ దాఖలు చేశారు.

మే 5 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించాలని తెలిపారు. ఒక్కొ వ్యక్తి ఫెసిలిటేషన్ సెంటర్‌లోకి వెళ్లి ఫార్మ్ సమర్పించి, బ్యాలెట్ వేసి బయటకు వెళ్లేందుకు ఎంత సమయం పడుతుందనే దాని మీద మాక్ డ్రిల్‌నిర్వహించాలన్నారు. హోమ్ ఓటింగ్‌పై నిర్వహించిన మాక్ డ్రిల్‌లాగే ఫెసిలిటేషన్ సెంటర్లో కూడా మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో ఏ కౌంటర్లలో ఏ సిబ్బందిని ఏర్పాటు చేయాలి ఎంతమంది సిబ్బందిని ఏ విధులకు ఉపయోగిస్తున్నారనే విషయాలను రేపటిలోపు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. మే 5, 6, 7, 8న ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు హోం ఓటింగ్ ప్రక్రియ కూడా పూర్తి చేయాలన్నారు. ఇతర జిల్లాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించిన ఫార్మ్‌ను సంబంధిత జిల్లాలో ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ తీసుకొని వచ్చామని, వాటికి ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్నాయో మార్క్ చేయడం తో పాటు ఎన్ని టీమ్స్ కావాలనే విషయాన్ని తెల్పడం, సంబంధిత టీమ్‌లలో పిఒ, ఎపిఒ, మైక్రో అబ్జర్వర్‌గా ఎవ్వరూ వ్యవహిస్తారనే విషయాన్ని కూడా తెల్పాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురించి, హోం ఓటింగ్ గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియచేసేలా పొలిటికల్ పార్టీ సమావేశం నిర్వహించాలన్నారు.

రెండో సారీ వారి మధ్యే

మొదటి పేజీ తరువాయి...

గెలిచారు. 1989లో భూమా శేఖర్‌రెడ్డి గెలవగా ఆయన హఠాత్ మరణంతో ఆయన సోదరుడు భూమా నాగిరెడ్డి విజయం సాధించారు. భూమా నాగిరెడ్డి సీనియర్ నేత ఎస్‌వి.సుబ్బారెడ్డి అల్లుడు. ఆయన రెండు సార్లు గెలిచారు. 1997లో లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందడంతో నాగిరెడ్డి భార్య శోభానాగిరెడ్డి శాసనసభ ఉప ఎన్నికల్లోనూ, తరువాత 1999లోనూ గెలిచారు. తిరిగి 2004లో గంగుల ప్రతాప్‌రెడ్డి ఎన్నికైతే, తరువాత శోభానాగిరెడ్డి మారి ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఎస్‌వి.సుబ్బారెడ్డి పత్తికొండ నుంచి మూడు సార్లు, మొత్తం ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గంగుల ప్రతాప్‌రెడ్డి 1991లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆనాటి ప్రధాని పివి.నరసింహారావు పోటీ చేయడం కోసం నంద్యాల సీటును ఖాళీ చేశారు. ఆ తరువాత గంగుల రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఎస్‌వి.సుబ్బారెడ్డి గతంలో చంద్రబాబు క్యాబినెట్‌లో పని చేశారు. 2009లో ఎస్‌వి.సుబ్బారెడ్డి టిడిపిని వదిలి కాంగ్రెస్‌లో చేరారు. 1997 నుంచి 2003 వరకూ రెండు పర్యాయాలు శోభానాగిరెడ్డి, ఆమె తండ్రి ఎస్‌వి.సుబ్బారెడ్డి ఇద్దరూ శాసనసభలో ఉండటం విశేషం.

వైభవంగా పోత లింగేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాశక్తి - హొళగుంద

మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో శ్రీపోత లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. భక్తజన సందోహం మధ్య పోత లింగేశ్వరుడు పురవీధుల్లో ఊరేగారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య భక్తుల డప్పు చప్పుళ్లు, మహిళల కళశాలతో సంప్రదాయంగా రథోత్సవాన్ని పురవీధుల్లో ఊరేగించారు. కనులపండువగా సాగిన ఈ రథోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించారు. గజ్జహళ్లి శ్రీపోత లింగేశ్వర స్వామి ఆలయంలో ఏటా జరిగే ఉత్సవాల్లో భాగంగా జరిగిన రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచే గాక, పొరుగు జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రథోత్సవాన్ని రంగురంగుల పుష్పాలతో, గజమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఓటే ఆయుధం

అవగాహన ర్యాలీలో సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఆయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ తెలిపారు. మంగళవారం ఆదోనిలోని మాత శిశు ప్రభుత్వాస్పత్రి నుంచి కొవ్వొత్తుల ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి ఎమ్మిగనూరు టర్నింగ్ వరకు ప్రదర్శన చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటని తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. తహశీల్దార్ హసీనా సుల్తానా, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనుపమ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిడిపిఒ ఉమామహేశ్వరి, అసిస్టెంట్ ఇంజినీర్లు రాజశేఖర్ రెడ్డి, కృపాకర్, షఫీ, డిప్యూటీ తహశీల్దార్ రమేష్ రెడ్డి, పెద్దయ్య, మున్సిపల్ ఉద్యోగి రామకృష్ణ, విఆర్‌ఒ అల్లాబకాష్ ఉన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీలో సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

మూత పడిన దుకాణాలు

- పోలీసు ఆంక్షలతో వ్యాపారులకు ఆర్థిక ఇబ్బందులు

ప్రజాశక్తి - మంత్రాలయం

నామినేషన్ల సందర్భంగా విధించిన పోలీసుల ఆంక్షలతో వ్యాపారులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ ఆదేశాల మేరకు డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఉన్న దుకాణాలను లాడ్జీలను, హోటళ్లను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు బంద్ చేయాలని నిబంధనలు విధించారు. దీని కారణంగా అద్దెకు తీసుకున్న వారి ఆర్థిక పరిస్థితి ఏమిటని చిరు వ్యాపారులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నామినేషన్ల ప్రక్రియ జరిగే సమయంలో పాత్రికేయులకు తహశీల్దార్ కార్యాలయం వరకు కూడా అనుమతి లేకుండా చేయడం వారి విధులకు ఆటంకం కలిగించడమే అవుతుందని అభిప్రాయ పడుతున్నారు. చిరు వ్యాపారుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పోలీసు ఉన్నతాధికారుల అత్యుత్సాహం చూపకుండా చిరు వ్యాపారులకు సహకరించాలని కోరుతున్నారు.

మూతపడిన దుకాణాలు

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

SOP No. 4/2024

1. Smt. Shaik Faizunisa @ Faizuniba
2. Smt. S. Farzana
3. Shaik Fayaz Ahmed
4. Shaik Azaz Ahmed

All are R/o H.No. 54-72-B, Khalla Street, Kurnool. ... Petitioners

-Versus-

NIL .... Respondents

GENERAL NOTICE

పై నెంబరు SOP 4/2024 లో Shaik Ilyas Ahmed, S/o. Shaik Mohammed Noor Ahmed, 28-05-2016 తేది నుండి కనపడుట లేదు. అతనికి పైన కనపరిచిన అర్జీదారులు వారసులమని వారసత్వ సర్టిఫికెట్‌ను ఇప్పించమని మరియు మించిన బజారు, కర్నూలు SBI లో Account No. 32146461753 మరియు F.D. Bondలో వున్న మొత్తము Account No. 35210207543 వడ్డీతో సహా తీసుకోనుటకు పరిమిషన్ ఇప్పించమని అర్జీదాఖలు చేసినారు. ఇందుపైన కర్నూలు గ్రామ ప్రజలకు ఏమైనా ఆక్షేపణలువున్న 18-06-2024వ తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎం. గోపాల్‌రెడ్డి
అర్జీదారు పరం అడ్వకేటు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A. No.158/2023 In E.P. No.63/2017
O. S. No 154/2014

పఠాన్ మహబూబ్ బి, వయసు 70 సం॥
W/o. మాబు షరీఫ్, R/o. వాగులమర్రి గ్రామం, మరియు మండలం, నంద్యాల జిల్లా.
... Petitioner/D. Hr/Action purchaser

V/S

1) ఎస్. రహమత్ బి మరియు 4 ఇతరులు
2) ఎస్.షఫీపున్, వయస్సు 28 సం॥, D/o. అల్లాబాకాష్,
3) ఎస్.రఫీపున్, వయస్సు 26 సం॥, D/o. అల్లాబాకాష్,
4) ఎస్. మాలిబాషా, వయస్సు 24 సం॥, S/o. అల్లాబాకాష్,
5) ఎస్.అన్ జుమా, వయస్సు 19 సం॥ D/o. అల్లాబాకాష్

R2 to R5 వీరి చిరునామా R/o. H.No.20-75/A, గుంతపాలెం వీధి వాగులమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా.
... Respondent/J. Drs No. 2,3,4,5

2,3,4,5 J.Drs కు ఆర్డర్ 21 రూల్ 95 నోటీసులు

D.Hr, J.Drs అయిన మీపై E.P. లోని ఆస్తిని స్వాధీనం కోరి E.A.దాఖలు చేసి ఉన్నందున సదరు E.A. లో మీయొక్క హాజరు నిమిత్తం 26-04-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా కానీ మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలో తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షంగా E.A. తీర్మానించబడును

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 26-04-2024

కె. వి సుబ్బశర్మ,
కె. ఆనంద్,
Petitioner/D.Hr పరం అడ్వకేట్లు
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ కర్నూలు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

MVOP No. 588/2023

హరిజన శ్రీనివాసులు వగైరా ... అర్జీదారులు

V/S

బి. నాగరాజు వగైరా ... Respondents

1వ Respondents కు నోటీసు

Baddela Naga Raju, S/o. B. Chinna Subbaiah, Owner, & Lorry Driver, లారి బేరింగ్ నెం. AP21-TZ-8829, R/o. H.No. 3-13, చిన్న మల్కాపురం గ్రామం, డోన్ మండలం. నంద్యాల జిల్లా.

పై నెంబరు MVOP లో అర్జీదారులు గడమూరు కుమార్ రోడ్డు ప్రమాదంలో 4-9-2016న చనిపోయినాడని అతనికి నష్టపరిహారం 10,00,000/- రూపాయలు ఇందుపైన ప్రమాదం జరిగిన తేది నుండి 12% P.A ప్రకారం వడ్డీతోను, మరియు కోర్టు ఖర్చులు, ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందుపైన 1వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణలు వున్న 2-5-2024 తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎ. ప్రభాకరరెడ్డి
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హుస్సేన్ బాషా నామినేషన్

నామినేషన్ వేయడానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరగొడ్ల హుస్సేన్ బాష నామినేషన్ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మీ నరసింహ యాదవ్ హాజరయ్యారు. ముందుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్లారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ బాషా నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి, కేంద్రాభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలను, కేంద్రంలో 5 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి నెలా 8,333 రూపాయలు ఇస్తుందన్నారు. ప్రతి రైతుకు 2 లక్షల వరకు రుణమాఫీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 25 వేల ఉద్యోగాల భర్తీ చేస్తుందన్నారు. రైతు న్యాయం, ఉచిత విద్య కార్యక్రమాలతో పాటు రాష్ట్రానికి 10 సంవత్సరాల ప్రత్యేక హోదా గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు పింఛన్ ఇస్తుందన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో న్యాయవాది నేరెళ్ల మురళీమోహన్, స్టేట్ మైనారిటీ సెక్రటరీ శంసుల్ హాక్, వెస్లీ, చాంద్ బాషా, పాశం వెంకట నరసింహుడు, పిసిసి డెలిగేట్ చాకలి పుల్లయ్య, డిసిసి కార్యదర్శి సంజీవ కుమార్, పసుపులేటి లక్ష్మి నరసింహుడు, శ్రీనివాసులు, దస్తగిరి, మహబూబ్ బాషా, నజీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి ఓటుతో బుద్ధి చెప్పండి : బొగ్గుల దస్తగిరి

- ముడుమాలలో టిడిపి జోరుగా ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలు తమ ఓటుతో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. మంగళవారం ఆయన కోడుమూరు నియోజక వర్గంలోని బెలగల్ మండలం ముడుమాల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా వైసిపి అరాచక పాలన కొనసాగిస్తుందని అన్నారు. దళితులను మైనార్టీలను వేధింపులకు గురిచేసిందన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. ప్రజలు తమ ఓటును ఆయుధంగా మలుచుకొని వైసిపిని ఓడించాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు ఆయన ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు భరోసాగా నిలుస్తాయని తెలిపారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపుతానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి పెద్ద మద్దిలేటి, రాజాకృష్ణారెడ్డి, నిరంజన్‌రెడ్డి, రాజులు, బజారి, రాముడు, తట్ట హనుమంతు, అనంత కుమార్, రాముడు, భాస్కర్, కర్రెన్న, మద్దిలేటి, మోజేష్, నాగేష్, అడవి రాముడు, లక్ష్మన్న పాల్గొన్నారు.

ముడుమాలలో ప్రచారం నిర్వహిస్తున్న బొగ్గుల దస్తగిరి

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి నూతన శకానికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే ఉపాధ్యాయులు ఎవరి హయాంలో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందిందో ఆలోచించాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించిన తనను, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డిని మే 13న జరిగే పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైసిపి నాయకులు కోడూరు రామ చంద్రారెడ్డి, నెహ్రూ విద్యాసంస్థల డైరెక్టర్లు కోడూరు కమల్ తేజ రెడ్డి, కోడూరు రవిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

రాష్ట్ర సంక్షేమానికి సహకరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూరు

వైసిపికి మరోసారి ఓటు వేసి రాష్ట్ర సంక్షేమానికి ప్రజలు సహకరించాలని శ్రీశైలం వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని నాగులూటి గిరిజన గూడెం, బైర్లూటి గిరిజన గూడెం, సంజీవ నగర్ తండా, సిద్దాపురం, వెంకటాపురం, కృష్ణాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపిపి నల్లకాల తిరుపాలమ్మ, కుందూరు శివారెడ్డి, లక్ష్మిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆత్మకూర్ పట్టణంలోని 13వ వార్డులో మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైసిపి శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారిని అభ్యర్థించారు. ప్రతి పాఠశాలలో ఉన్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు చైతన్యపరిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా సహకరించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యేశిల్పా చక్రపాణి రెడ్డి

సార్వత్రిక సమరం 2024

బనగానపల్లె తొలి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- రెండోసారి బిసి జనార్ధన్‌రెడ్డి - మూడోసారి గెలిచిన రామిరెడ్డి - ఈసారి బిసి వర్సెస్ కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

కాటసాని రామిరెడ్డి

బిసి జనార్దన్ రెడ్డి

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009 బనగానపల్లె కొత్త నియోజకవర్గంగా ఏర్పాటయింది. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత 2009లో జరిగిన తొలి ఎన్నికల్లో ప్రజారాజ్యం అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి విజయం సాధించారు. అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల, బనగానపల్లె మండలాలను కలిపి బనగానపల్లె నియోజకవర్గం ఏర్పాటు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు బనగానపల్లె మండలం పాణ్యం నియోజకవర్గంలో ఉండేది. పాణ్యం, బనగానపల్లె, బేతంచర్ల వెల్దుర్తి మండలాలతో బనగానపల్లె కేంద్రంగా పాణ్యం నియోజకవర్గం ఉండేది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గం నాలుగు ముక్కలై బేతంచెర్ల మండలం డోన్ నియోజకవర్గంలోకి, వెల్దుర్తి మండలం పత్తికొండ నియోజకవర్గంలోకి, పాణ్యం, ఓర్వకల్లు, గడివేముల, కల్లూరుతో పాణ్యం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. కోవెలకుంట నియోజకవర్గాన్ని రద్దు చేసి కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాలతో బనగానపల్లె నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడిన నియోజకవర్గంలో 2009లో జరిగిన ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున కాటసాని రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున చల్లా రామకృష్ణారెడ్డి, టిడిపి అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బిసి జనార్దన్ రెడ్డి వైసిపి అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డిలు పోటీ చేశారు. కాటసాని రామిరెడ్డిపై బిసి జనార్దన్‌రెడ్డి 17,341 ఓట్లతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ వైసిపి అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి, టిడిపి అభ్యర్థిగా బిసిజనార్దన్‌రెడ్డి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో బిసి జనార్దన్ రెడ్డిపై కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్లతో విజయం సాధించారు. బనగానపల్లె నియోజకవర్గంలో ఐదు మండలాలలో 2,38,900 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 1,21,531, పురుషులు 1,17,344, ఇతరులు 25 మంది ఉన్నారు. తిరిగి 2024 ఎన్నికల్లో కూడా ప్రధానంగా టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి, వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డి మధ్య పోటీ జరగనుంది. నియోజకవర్గంలోని ఓటర్ల ఆశీస్సులు ఎవరిపై ఉంటాయో మే 13న పోలింగ్ అనంతరం జూన్ 4న జరిగే కౌంటింగ్ ఫలితాల్లో తేలనుంది.

బేతంచెర్లలో మంత్రి బుగ్గన ప్రచారం

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్ల పట్టణంలో డోన్ వైసిపి అభ్యర్థి, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 2వ వార్డు శేషారెడ్డినగర్, మహాత్మగాంధీనగర్, హనుమాన్ నగర్, సంజీవ్ నగర్, సుబ్బారెడ్డి నగర్, ఆయా కాలనీలలో మంత్రి బుగ్గన ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం మదర్సాలో మంత్రి గెలుపుకోసం నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని మంత్రి బుగ్గన ప్రజలను కోరారు. కార్యక్రమంలో బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయం మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి, భారత్ గ్యాస్ రమణారెడ్డి, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, ఇబ్రహీం, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు మూర్తి జావలి, ఎస్ కాజా హుస్సేన్, సింగిల్ విండో అధ్యక్షుడు రుద్రవరం నారాయణ, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీకష్ణ, నాగరాజు, సురేందర్ నాథ్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, బుగ్గల భాస్కర్ రెడ్డి, ఎద్దులన్న, పుల్లయ్య, భారత్ గ్యాస్ రమణారెడ్డి, బుగ్గన గోపాల్ రెడ్డి, బుగ్గన చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి బుగ్గన

ప్రతి ఇంటికీ ఆరు గ్యారెంటీలు

- రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికీ ఆరు గ్యారెంటీ పథకాలు అందిస్తామని టిడిపి మంత్రాలయం అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కుంటనహాల్ గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, ఉచితంగా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, చదువుతున్న పిల్లలందరికీ రూ.15 వేలు, రైతుకు రూ.20 వేలు ఇలా ఎన్నో పథకాలు అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో తాగునీరందించడమే కాకుండా సిసి రోడ్లు వేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రాలయం ఎమ్మెల్యే పోటీలో ఉన్న రాఘవేంద్ర రెడ్డికి, ఎంపీ అభ్యర్థి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు సతీష్ నాయుడు, సిద్ధప్ప, రామలింగ, వీరేష్, బిజెపి మండల అధ్యక్షులు ఈడిగ హనుమంతు, మహబూబ్, రవి, కర్రి బసప్ప గౌడ్, నవీన్ గౌడ్, మారెప్ప, దొడ్డనగౌడ్, మాణిక్ బాష, హాజీ, ఆలం బాష, రఫీ, చంగేరి హుస్సేన్ బాష పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నియోజకవర్గానికి చేసిందేమీ లేదు

- టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మంత్రాలయం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి నియోజక వర్గానికి చేసిందేమీ లేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలం లోని పులికనుమ, చిన్నతుంబళం, బసలదొడ్డి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడు సార్లు ఓటు వేసి గెలిపించినా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఎక్కడా అభివృద్ధి చేయలేదని తెలిపారు. గ్రామాల్లో కనీసం తాగునీటి సౌకర్యం, డ్రెయినేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరించలేకపోయారని చెప్పారు. ఇసుక, కర్ణాటక మద్యం అక్రమ రవాణా, పంచాయితీలతో సొంత ఆస్తులు సంపాదించు కున్నారని విమర్శించారు. గ్రామాల్లో అన్న దమ్ముల మధ్య ఆస్తి తగాదాలు పెట్టి పబ్బం గడిపారని తెలిపారు. ఈసారి నియోజకవర్గంలో అధికార మార్పిడి కచ్చితంగా జరగాలని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు, విజయ్ కుమార్, నరసన్న, ఆంజనేయులు, పులికనుమ సత్యన్న, నల్లారెడ్డి, చిన్నతుంబళం వీరేష్ గౌడ్, హనుమంతు, బద్రి, చంద్రశేఖర్, లక్ష్మన్న, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

టిడిపి గెలుపునకు కృషి చేయాలి

- టిడిపి సీనియర్ నాయకులు వీరభద్రగౌడ్

ప్రజాశక్తి - హోళగుంద

టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు గెలుపునకు కృషి చేయాలని టిడిపి సీనియర్ నాయకులు వీరభద్ర గౌడ్ కోరారు. మంగళవారం ఆయన స్వగృహంలో వైసిపి నాయకులు చిన్నహ్యాట వెంకటేష్, సీతయ్య, మూలింటి మారెప్ప, కరిగి హనుమంతు, రఘుపతి మారేష్, జొండే రాముడు, కేశవి రాముడుతోపాటు మరో 50 మంది టిడిపిలో టిడిపి సీనియర్ నాయకులు గాలి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరభద్ర గౌడ్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టిడిపి నాయకులు చిన్నహ్యాట సూరన్న, కొరివి సాయి వేష్, బాగోడి రామ, సురేష్, జి.బసవ, దిడ్డి తిక్కస్వామి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపి హయాంలో దుర్భిక్షంగా డ్రెయినేజీ వ్యవస్థ

- ఆర్థిక దుర్వినియోగం, అవినీతికి మారుపేరు జగన్ పాలన

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలో పట్టణంలోని డ్రెయినేజీ వ్యవస్థ దుర్భిక్షంగా మారిందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణంలోని ఈద్గ నగర్, గెస్ట్ హౌస్ ఏరియాలలో టిడిపి నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో బనగానపల్లె పట్టణంలో కనీసం మురికి కాలవలలో చెత్త తీయక దోమల బాధతో, మురికి వాసనతో ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. కాలవలలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి పట్టణం దుర్భిక్షంగా తయారయ్యిం దని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు దగ్గరుండి మురికి కాలువలను శుభ్రపరిస్తే, ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం మురికి కాల్వలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ మొత్తం నిర్ణయించుకుందని తెలిపారు. జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి ప్రజలే దించుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి వంగల పరమేశ్వర రెడ్డి రాయలసీమ సలాం, రఫీ, ఎర్రబోలు పవన్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, సాదుల శివ శంకర్ రెడ్డి, మీరాపురం భాస్కర్ రెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

జనసందోహం మధ్య విరుపాక్షి నామినేషన్

ప్రజాశక్తి- ఆలూరు

వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి, ఆయన సతీమణి బుసినే రామాంజనమ్మ మంగళవారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాము నాయక్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం నుంచి వైసిపి అభ్యర్థి విరుపాక్షి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, వైసిపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమ్మ, వైకుంఠం మల్లికార్జున చౌదరి, మసాల పద్మజ, ఆయా మండలాల జడ్‌పిటిసిలు, ఎంపిపిలు వాహనంపై నుంచి అభివాదం చేస్తూ భారీ జనసందోహం నడుమ డప్పులు, డిజె, బాణసంచా మధ్య నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయిబాబా దేవాలయం నుంచి చెక్‌పోస్ట్ వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలతో వాహనాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బంధులకు గురయ్యారు.

అసమర్థ పాలనకు స్వస్తి పలకండి : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో అసమర్థ పాలనకు స్వస్తి పలకాలని టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని 12వ వార్డులో 'మన ఊరు - మన బీవీ'లో భాగంగా మహిళలతో ముఖాముఖిలో నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 12వ వార్డులో విస్తృతంగా పర్యటించి వార్డులోని ప్రతి ఇంటికీ తిరిగి ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికార పార్టీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో ఉమ్మడి టిడిపి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత చేపట్టే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. చెత్తపై పన్ను వేసే చెత్త ప్రభుత్వం పోవాలంటే మళ్లీ సైకిల్ రావాలని, రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఎమ్మిగనూరు రూరల్ : మండలం లోని మల్కాపురం గ్రామానికి చెందిన వాల్మీకి వీరేంద్ర, హరిజన ఆంథోనితో సుమారు 50 మంది ఎస్సీ, బీసీ నాయకులు బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారు మాట్లాడుతూ... మల్కాపురం గ్రామంలో వైసిపి నాయకులు అభివృద్ధి చేయక పోవడంతో టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు.

ప్రచారం నిర్వహిస్తున్న బీవీ

ప్రచారం నిర్వహిస్తున్న రఘునాథ్ రెడ్డి

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సింగరాజనహళ్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు, మాధవరం మాజీ సర్పంచి ఎన్ రఘునాథ్ రెడ్డి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్నదాత పథకం కింద ప్రతి రైతుకూ రూ.20 వేల పెట్టుబడి సహాయం అందిస్తామని తెలిపారు. రైతుల అభివృద్ధికి కృషి చేసే టిడిపిని గెలిపించాలని కోరారు. టిడిపి గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి, ఈరన్న, గంగన్న, వీరేష్, హుస్సేని, జగన్నాథ్, గంగన్న, మాలపల్లి లక్ష్మన్న, వెంకటేష్, చంద్ర, వీరేష్ పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థిగా రమేష్ యాదవ్ నామినేషన్

ప్రజాశక్తి - ఆదోని

ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థిగా రమేష్ యాదవ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆర్‌డిఒ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడారు. ఆదోని అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ఓటు వేయవద్దని కోరారు. ముఖ్యమంత్రి జగన్ కూడా మోడీకి తొత్తుగా మారారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, రైతులకు రుణమాఫీ కావాలన్నా దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశులు, సిపిఐ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి ఉన్నారు. అలాగే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సాయి ప్రసాద్ రెడ్డి రెండో రోజు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు లాయర్ జీవన్ సింగ్, నాయకులు వెన్నెల మధుసూదన్ శర్మ, చంద్రకాంత్‌రెడ్డి, నరసింహ మూర్తి, లక్ష్మి కాంత్ రెడ్డి ఉన్నారు. అలాగే భీమ్‌రావు భారత్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కల్లుపోతుల రంగన్న నామినేషన్ దాఖలు చేశారు. భాగ్యలక్ష్మి, ఉరుకుందు వడ్డే కూడా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో సిఐలు గోపి, తేజ, నరసింహారాజు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కె.రంగన్న

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తలముడిపిలో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని తలముడిపి గ్రామంలో టిడిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యని గెలిపించాలని టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించి మే 13న జరగబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు మాండ్ర సురేంద్ర రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, మాండ్ర పురుషోత్తం రెడ్డి, బాలనాగిరెడ్డి, రమణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, దస్తగిరి, సామన్న, ఇబ్రహీం, పకీరమ్మద్, కాసింసావ్, మారన్న, నాగేంద్ర, రోలపాడు రామస్వామి రెడ్డి, గుండం సర్వోత్తమ్ రెడ్డి, సుధాకర్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఖలీల్

టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాలలో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఖలీల్ కోరారు. మంగళవారం నంద్యాల టౌన్ 24వ వార్డు ముఖ్య నాయకులతో ఎన్ఎండి ఖలీల్ సమావేశమై మాట్లాడారు. నంద్యాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిల గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పనిచేసి వార్డులో భారీ మెజారిటీ తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో 24వ వార్డు నాయకులు మాజీ కౌన్సిలర్ బషీర్ అహ్మద్, మెహబూబ్ భాష, శ్రీనివాసులు ,ఆలమూరు సాయిరాం రాయల్, ఆరవీటి రవి, కరీమును, శ్రీదేవి, శ్రీనివాసులు , కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయండి : గౌరు చరిత

ప్రజాశక్తి - పాణ్యం

మే 13న జరగబోయే ఎన్నికల్లో ప్రజలు టిడిపికి రెండు ఓట్లు వేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని పాణ్యం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి గౌరు చరిత ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని నెరవాడ, ఒడ్డు గండ్ల, రసుల్ల పేట తదితర గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలకు టిడిపి పథకాలను వివరించారు. అనంతరం వైసిపి నుండి 20 కుటుంబాలు టిడిపి లోకి గౌరుచరిత సమక్షంలో చేరాయి. తనను గెలిపిస్తే పాణ్యం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జయ రామ్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, జయ సింహా రెడ్డి, జ్యోతి స్వరూప్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరుతున్న వైసిపి నాయకులు

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని జి.వీరాపురం గ్రామంలో వెలసిన సుంకుల పరమేశ్వరి దేవి జయంతి సందర్భంగా మంగళవారం ఆరుపళ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు పోటాపోటీగా జరిగాయి. ముందుగా గ్రామపెద్దలతో కలసి జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఇందులో 7 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. బండి ఆత్మకూరు మండలం ఎ.కోడూరు పిఎన్ఆర్ బుల్స్ సి.నాగమల్లికార్జున రెడ్డి వృషభాలు మొదటి బహుమతి రూ.35 వేలు గెలుచుకున్నాయి. గడివేముల మండలం కొరటమద్ది పోతిరెడ్డి శివప్రియ వృషభాలు రెండవ బహుమతి రూ.25 వేలు, నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం జక్కిలేరు గ్రామం డాక్టర్ రషీద్ బాషా, గద్వాల జిల్లా, ఐజ మండలం జరదొడ్డి జానకీరాముడుల వృషభాలు మూడవ బహుమతి రూ.20వేలు కైవసం చేసుకున్నాయి. బనగానపల్లె మండలం టంగుటూరు బీరం రమాదేవి ఎద్దులు నాల్గవ

పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పిటిసీ

బహుమతి రూ.15 వేలు, ప్యాపిలి మండలం కృష్ణ, తుగ్గలి మండలం మారెల్ల రమేష్ బ్రదర్స్ ఎద్దులు ఐదవ బహుమతి రూ.10వేలు, నంద్యాల మండలం, పెద్ద కొట్టాల బోరెడ్డి నారాయణరెడ్డి వృషభాలు 6వ బహుమతి రూ.5 వేలు, గద్వాల జిల్లా ఐజా మండలం జరదొడ్డి వెంకటరాజు ఆచారి ఎద్దులు 7వ బహుమతి రూ.3 వేలు సొంతం చేసుకున్నాయి. విజేతలకు గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు నగదు బహుమతులు ప్రదానం చేశారు.

హోంగార్డ్ పిల్లలు విద్యలో రాణించాలి : ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని హోంగార్డ్ కుటుంబాలలోని విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలవాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి కోరారు. ప్రస్తుతం టెన్త్, ఇంటర్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన 10 మందికి ఒకొక్కరికి రూ. 2 వేల చొప్పున ప్రోత్సాహకరంగా జిల్లా హెూంగార్డ్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి చెక్‌లను జిల్లా ఎస్పీ మంగళవారం స్థానిక పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఎస్పి మాట్లాడుతూ టెన్త్, ఇంటర్, డిగ్రీ, మెడిసిన్, బీ ఫార్మసీ, అగ్రికల్చర్ బీఎస్సీ కోర్సులలో అత్యంత ప్రతిభ మెరిట్ స్కాలర్ షిప్‌లను ఇవ్వనున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేస్తున జిల్లా ఎస్పీ

కార్యాక్రమంలో హోంగార్డ్ కమాండెంట్ మహేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని మద్దూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి కార్యకర్త చంద్రశేఖర్ (63) మంగళవారం మృతి చెందారు. అలాగే అదే గ్రామానికి చెందిన మూడేళ్ళ చిన్నారి నిస్సీ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి గ్రామానికి చేరుకొని వారి మృతదేహాలకు నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు

జమ్ములమ్మ ప్రతిష్ట వేడుకల్లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం జూటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన జములమ్మ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. అమ్మవారికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని గ్రామ నాయకులు, పెద్దలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర్ రెడ్డి, సర్పంచి నాయిని సావిత్రమ్మ, సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి, చౌడయ్య, జెసిఎస్ కన్వీనర్ టి.నాగరాజు, మండల కార్యదర్శి మధుసూదన్ రావు, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, ఉప సర్పంచ్ సలాం బాషా, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మద్దిలేటి, ఉపేంద్ర, గ్రామస్తులు మనోహర్, కేజీఎన్ మాబు వలి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి అమ్మవారి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన సిద్ధార్థ రెడ్డి : పాములపాడు మండలం చెలిమిళ్ళ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మహేష్ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మహేష్ కుటుంబాన్ని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మహేష్ తండ్రి శివన్నకు ధైర్యాన్ని ఇచ్చారు.

పది ఫలితాల్లో విజయానికేతన్ విజయభేరి

ప్రజాశక్తి - పాణ్యం

పదో తరగతి పరీక్షా ఫలితాలలో విజయానికేతన్ విద్యా సంస్థలు రాష్ట్ర స్థాయి ర్యాంక్ మార్కులతో పాటు జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంక్ మార్కులు సాధించినట్లు విజయానికేతన్ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మొత్తం తమ పాఠశాలల నుండి 254 మంది పరీక్షకు హాజరై 251 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. రిషిత 592, చర్విత, మానస లక్ష్మీ 589, సుప్రియ 588 మార్కులు సాధించారని తెలిపారు. 57 మందికి 550 కి పైగా, 123 మంది 500 పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. విజాయని కేతన్ విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని, అందుకు కారణం తమ ప్రణాళిక, ఉపాధ్యాయుల కృషి వుందని అకాడమిక్ ఇంఛార్జి మురారి వేణు గోపాల్, కోఆర్డినేటర్ బ్రహ్మం అన్నారు. ఇంతటి చక్కటి ఫలితాల కోసం కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, ర్యాంకర్లను విజయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న బ్యాంకు మేనేజర్ బత్తుల లింగమయ్య

విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెనరా బ్యాంక్ మేనేజర్ బత్తుల లింగమయ్య క్రీడా పరికరాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూ.25 వేల విలువచేసే క్రీడా పరికరాలను విద్యార్థులకు అందజేశామన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువు లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఏకాగ్రతకు ఉపయోగపడతా యన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఫిజికల్ డైరెక్టర్ షేక్షావలి, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, బ్యాంకు సిబ్బంది రామకృష్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - మహానంది : మహానంది మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసిలు హాజరు కానందున వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించామని, ఎంపిటిసిలు గైర్హాజరు అయ్యారని అన్నారు. ప్రజల సమస్యలను అధికారుల ముందు ప్రస్తావించి, పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల వారి చిత్తశుద్ధిని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

రంగనాథ స్వామిని దర్శించుకున్న మాండ్ర, జయసూర్య

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామంలో వెలసిన లక్ష్మీ సమేత రంగనాథ స్వామి వారి తిరుణాల, రథోత్సవం సందర్భంగా టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు రంగనాథ స్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, హనుమంత రెడ్డి, గుండం రమణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ బిఎస్‌పి అభ్యర్థిగా వరికూటి హన్నమ్మ నామినేషన్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ బిఎస్‌పి అభ్యర్థిగా వరికూటి హన్నమ్మ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఓ మల్లికార్జున రెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వరికూటి హన్నమ్మ మాట్లాడుతూ బెహన్ మాయావతి బిఎస్పీ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశామని, బహుజనుల అభివృద్దే బీఎస్పీ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రవికాంత్, ఆళ్లగడ్డ నియోజకవర్గ నాయకులు శివ, చిన్నా రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రం అందజేస్తున్న హానమ్మ

ఫీల్డ్ అసిస్టెంట్ భర్త మజాకా..!

- అధికారం చేతిలో ఉందని కూలీల డబ్బు స్వాహా - సిపిఎం ఆధ్వర్యంలో కూలీల ఆందోళన

ప్రజాశక్తి - హొళగుంద

మండలంలోని ముద్దటమాగి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ విశాలాక్షి భర్త గాదిలింగప్ప అక్రమాలకు పాల్పడుతున్నారని ఉపాధి కూలీలు వాపోతున్నారు. చేతిలో అధికారం ఉందని మస్టర్‌లో సంతకాలు పెట్టించుకుని తనకు ఇష్టం వచ్చిన వారి పేర్లు హాజరు వేసుకొని ఉపాధి పనికి వెళ్లకుండా ఇంట్లో ఉన్న వారికి కూడా డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నారు. అందులో నుంచి కొంత డబ్బు తనకు ఇవ్వాలని మాట్లాడుకుంటున్నారు. ఆయన ఇంట్లో ఐదుగురు ఎప్పుడూ కూలి పనికి వెళ్లకున్నా డబ్బులు మాత్రం జమ అవుతూనే ఉంటాయని, డబ్బులు స్వాహా చేయడంలో ఈయనకు మించిన వారు ఎవరూ లేరని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్ భర్త గాదిలింగప్పను కూలీలు ప్రశ్నించగా 'మీకు ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకోండి' అని కూలీలపై ఎదురుదాడికి దిగడంతో కూలీలు సిపిఎం నాయకులను ఆశ్రయించారు. సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్కడ సరైన సమాధానం రాకపోవడంతో ఎంపిడిఒ ఆజాద్‌ను కలిసి సమస్యను విన్నవించారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ విశాలాక్షిని, ఆమె భర్త గాదిలింగప్పను పిలిపించి కూలీలను మోసం చేయడం మంచి పద్ధతి కాదని, భవిష్యత్తులో పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఎంతమంది కూలీలకు పనులు కల్పించారు, ఎంత డబ్బు ఖర్చు చేశారు డేటా తన ముందు ఉంచాలని సూచించారు. పని చేసినా ఎవరికీ కూలిలు అందలేదని, వారికి కూలి డబ్బులు ఎంత స్వాహా చేశావో తిరిగి వారికి చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అధికారులు తనిఖీలు చేపట్టి ఫీల్డ్ అసిస్టెంట్ల అవినీతికి పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించి మండలంలో ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఎంపిడిఒ ఆజాద్‌తో మాట్లాడుతున్న ఉపాధి కూలీలు

మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య

విరుపాక్షి గెలుపు ఖాయం

- నామినేషన్‌కు వచ్చి విజయవంతం చేసిన వైసిపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

- వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి గెలుపు ఖాయమని వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ధీమా వ్యక్తం చేశారు. విరుపాక్షి నామినేషన్‌కు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ సంతోషంగా వచ్చి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బంబం స్వామి దర్గా దగ్గర ఆయన మాట్లాడారు. ఆలూరులో గతంలో ఎప్పుడూ జరగని విధంగా జన సందోహం మధ్య యువత పెద్ద ఎత్తున కదిలి రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తమకు పార్టీలో ఉన్న వారే కాకుండా మరో పార్టీలో ఉన్న వారు కూడా సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి ప్రతి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం చేపడతామన్నారు. వైసిపి సీనియర్ నాయకులు లాల్ స్వామి, ధనుంజయ, లింగన్న, ఓలయ్య పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

వైసిపిలో చేరుతున్న ఎస్సీ, బీసీ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపిలో పలువురు చేరారు. వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్, కొండాపురి రహంతుల్లా, ఖిబులా హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం వైసిపిలో చేరారు. సోమలగూడూరు, కనకవీడు, పెద్దకొత్తిలి, నందవరం, కలుగొట్ల, కె.నాగలాపురం, పార్లపల్లె, పెసలదిన్నె, ఏనుగుబాల, ఎస్.నాగలాపురం, కులుమాల గ్రామాల ఎస్సీ, బీసీ నాయకులు దినాకర్, పెద్ద జాన్, వీరేష్, సుందరం, హుస్సేని, జయన్న, ఏసురాజ్, సుందరం, నరసింహ, దేవపుత్ర, మహేష్, మార్కయ్య, హనుమంతు, శాంతిరాజు, చంటి, బతకన్న, మనోహర్, రాజేష్, నల్లన్న, సునీల్, సులేమాన్, బాలరాజ్, దానియల్, పెద్దయ్య, బాలాజీ, అనిల్, సుమారు 100 మంది పార్టీలో చేరారు. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

5వ రోజు 4 నామినేషన్లు

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు నియోజకవర్గ ఎన్నికల నామినేషన్లు 5వ రోజు మంగళవారం నలుగురు వేసినట్లు రిటర్నింగ్ అధికారి రాము నాయక్ తెలిపారు. వైసిపి అభ్యర్థులు బి.విరుపాక్షి, బి.రామాంజనమ్మ, కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్, బీఎస్పీ అభ్యర్థి హెచ్.రామలింగయ్య నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆదోని

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు సెబ్ సిఐడబ్ల్యు విన్సీలత తెలిపారు. మంగళవారం సమాచారం మేరకు ఆదోని మండలం కడితోట వద్ద దాడులు నిర్వహించారు. ఆదోనిలోని బోయగేరికి చెందిన బోయ హనుమంతమ్మ, బోయ మానస, బోయ రాధమ్మ, బోయ ఈరమ్మ, బోయ వీరేశమ్మ, బోయ సింధుల నుంచి 21 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.84 వేలు ఉంటుందన్నారు. ఎస్ఐ ఇస్మాయిల్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం

- ముఖ్య అతిథిగా సీతారామిరెడ్డి హాజరు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కలుదేవకుంట గ్రామంలో వెలసిన శ్రీకరి వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. మంగళవారం శ్రీకరి వీరభద్రేశ్వర స్వామి ఆరాధన సందర్భంగా ఆలయ ధర్మకర్త రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో శివ పార్వతుల మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవ రెడ్డి ఇంటి నుంచి మండల ఉపాధ్యక్షులు సింధూప్రియ కుంభం మోస్తూ రథోత్సవం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రథం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అరటి ఆకులతో, పూలమాలలతో కొయ్య రథోత్సవాన్ని అందంగా అలంకరించారు. రథంపై శివపార్వతుల మూర్తులను ఉంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాల మధ్య పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. వైసిపి నాయకులు, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, కలుదేవకుంట వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కె.రఘునాథ్ రెడ్డి, సర్పంచి రవీంద్రారెడ్డి, యువ నాయకులు విఖ్యాత్ రెడ్డి, సొసైటీ సిఇఒ వెంకటేశ్వర్లు, వెంకటేష్, గ్రామస్తులు వెంకటేశ్వర రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న సీతారామిరెడ్డి

బడుగు, బలహీన వర్గాలకు టిడిపిలో పెద్దపీట

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

బడుగు, బలహీన వర్గాల వారికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తూ రాజకీయ చైతన్యం కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని పెసలబండ గ్రామంలో వైసిపి నుంచి 56 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఆర్.చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు ఆర్.రాజశేఖర్ రెడ్డి, దొడ్డి రాముడు సోదరుడు దొడ్డి రంగన్న, జల్లు విరుపాక్షి, జంగం జయ్యప్ప స్వామి, బండి నరసింహులు, బొడ్డు నాగప్ప, నిదరం రంగస్వామి, గొల్లవట్టి రామకృష్ణ, శెట్టిబలిజ వీరేష్, బారికి ఈరన్న, హరిజన బ్రహ్మయ్య, హరిజన సిద్దయ్య, హరిజన గోవిందు, హరిజన శ్రీరాములు, హరిజన ముక్కరన్న, హరిజన మారెప్ప, హరిజన రోగన్న రెడ్డి పాండు, 32 బీసీ కుటుంబాలు, 24 ఎస్సీ కుటుంబాలు టిడిపిలో చేరారు. ఆదోనిలోని నివాసంలో మీనాక్షి నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. తెలుగు యువత మండల కార్యదర్శి సిహెచ్.వెంకట్రావు, బూత్ ఇన్‌ఛార్జీ రవికుమార్, సీనియర్ నాయకులు రామాంజనేయులు, కోడుమూరు వీరప్ప, పోగు మారెప్ప, నిదరం పెద్ద లక్ష్మన్న పాల్గొన్నారు.

కండువా వేసి ఆహ్వానిస్తున్న మీనాక్షి నాయుడు

'పది'లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పదో తరగతి ఫలితాల్లో స్థానిక నారాయణ పాఠశాల విద్యార్థిని టి.హన్సిత ప్రతిభ కనబరించారు. పట్టణంలోని క్రాంతి నగర్‌కు చెందిన నాగార్జునరావు, భువనేశ్వరి దంపతుల కుమార్తె హన్సిత స్థానిక నారాయణ పాఠశాలలో విద్యాభ్యసిస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 588 మార్కులు సాధించారు. ఆంగ్లంలో అన్ని ప్రశ్నలకూ పూర్తిస్థాయిలో సమాధానాలు రాశానని, 100 మార్కులు రావాల్సి ఉండగా 91 మార్కులు వచ్చాయని, రీ వెరిఫికేషన్ కోసం ప్రయత్నిస్తానని హన్సిక తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగం సాధించి ప్రజలకు సేవ చేస్తానని మంగళవారం ఆమె పేర్కొన్నారు.

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

- రైతు సంఘం, వ్యకాస బహిరంగ లేఖ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని సాగునీటి సమస్యను పరిష్కరించాలని రైతుసంఘం, వ్యకాస నాయకులు కోరారు. కరువు బారిన పడిన రైతులను పట్టించుకోని పాలకుల వైఖరిని నిరసిస్తూ.. వాటి పరిష్కారం కోసం మండల ప్రజలకు బహిరంగ లేఖను మంగళవారం సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, మండల కార్యదర్శి మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు యూసుఫ్ బాష, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. దశాబ్దాల తరబడి కరువు పరిష్కారంగా పోరాడి సాధించుకున్న హంద్రీనీవా సుజల ప్రవంతి లక్ష్యం నీరుగారుతోందని తెలిపారు. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యం వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రజలు ఐక్యంగా ఉండాలని కోరారు. హంద్రీనీవా నుంచి మండలంలోని 46 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని తెలిపారు. మండలంలోని హంద్రీనీవాకు పంట కాలువల నిర్మాణం లేక ఇప్పటి వరకు అధికారికంగా ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని చెప్పారు. ఆరేళ్లుగా రైతులు, రైతు, వ్యకాస, సిపిఎంగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పంట కాలువలు నిర్మాణం పూర్తి చేసి, కప్పట్రాళ్ల, కరివేముల, తెర్నేకల్ గ్రామాల మధ్య పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు కాలువ ద్వారా సుమారు పది గ్రామాల్లోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. ఆయా గ్రామాల్లోని చెరువులకు నీరు మళ్లించే అవకాశం ఉందన్నారు. గుండ్లకొండ, గుడిమర్లాళ్ల, బంటుపల్లి, బేతపల్లి, చెలిమి చలమల, బండపల్లి, కోటకొండ, మాచాపురం, వెంకటాపురం, పల్లెదొడ్డి, బురకుంట గ్రామాలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. మండలంలో పెద్ద చెరువులైన నేలతలమరి, మాచాపురం చెరువులకు నీటి మళ్లింపు ప్రచారానికే పరిమితమైందని చెప్పారు. ప్రజాసంఘాల నాయకులు రాయుడు, రామాంజి, రాము, మహేష్ పాల్గొన్నారు.

బహిరంగ లేఖను విడుదల చేస్తున్న వ్యకాస నాయకులు

మే 13న పోలింగ్ నాడు సెలవు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మే 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా అన్ని రకాల షాపులు కార్యాలయాలు సంస్థలో పనిచేసినటువంటి ఉద్యోగులకు కార్మికులకు సెలవు ప్రకటించాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మే13న జరిగే పోలింగ్‌లో భాగస్వామ్యం కావాల్సి ఉండడంతో ఆయా సంస్థలు పనిచేసిన వారందరికీ సెలవు దినం ప్రకటించాలని యాజమాన్యాలను కోరారు.

నేడు ఇంతియాజ్ నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో నేడు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంతియాజ్ నేడు నామినేషన్ను దాఖలు చేయనున్నారు. బుధవారం ఉదయం 9:00 గంటలకు పాతబస్తి జమ్మిచెట్టు సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభించనున్నారు. ఈ సందర్భముగా నామినేషన్ ర్యాలీకి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, భిమానులు కర్నూలు నియోజకవర్గ వర్గ ప్రజలంతా తరలివచ్చి ఆశీర్వదించాలని అభ్యర్థి ఇంతియాజ్ ఒక ప్రకటనలో కోరారు.

టిడిపికి రూ.50 వేలు పార్టీ ఫండ్ విరాళం

ప్రజాశక్తి-తుగ్గలి

చంద్రబాబుకు విరాళం అందజేస్తున్న కౌశిక్‌కుమార్

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు పార్టీ ఫండ్ రూ.50 వేలు మంగళవారం తుగ్గలి మండలం జి.ఎర్రగుడి గ్రామానికి చెందిన వీరశైవ లింగాయత్ కర్నూలు జిల్లా సభ్యులు బాడదా కౌశిక్ కుమార్ అందజేశారు. విజయనగరం జిల్లా శృంగావరపుకోట వద్ద ఎన్నికల ప్రచారంలో ఉన్న చంద్రబాబు నాయుడును కలిసి రూ.50వేలు పార్టీ ఫండ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు తాను రూ.50 వేలు పార్టీకి అందజేశానన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని తద్వారా రాష్ట్ర అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పి

ప్రజాశక్తి-సి బెళగల్

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఎస్పి జి.కృష్ణ కాంత్ సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా సి.బెలగళ్ పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలైనా పోలకల్ గ్రామం, గొల్లల దొడ్డి గ్రామాలను సందర్శించి జిల్లా ఎస్పి పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అక్కడి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, సి.బెలగళ్ పోలీసుస్టేషన్ ఎస్ఐ తిమ్మా రెడ్డి ఉన్నారు.

సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాల పరిస్థితిని తెలుసుకుంటున్న ఎస్పి జి.కృష్ణకాంత్

అమీలియాలో అరుదైన శస్త్ర చికిత్స

కడుపులోని ఆరు కేజీల కణితిని తీసివేత: డాక్టర్ కావ్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కణితిని చూపుతున్న డాక్టర్ కావ్య

కర్నూలు బళ్లారి చౌరస్తానందుగల అమీలియా హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. జంపాల శివయ్య నగర్ వాస్తవ్యులు పర్వతమ్మ మార్చి 27న కడుపులో నొప్పితో అమిలియో హాస్పిటల్ చేరారు. వివిధ రకమైన టెస్టులు నిర్వహించగా కడుపులో అండాశయంలోని ఓవరిలో 6 కేజీల కణతి ఉందని గుర్తించారు. ఆరోగ్యశ్రీలో ఒక రూపాయి కూడా చెల్లించకుండా కణితిని విజయవంతంగా తీసివేశారు. ఈ శక్తి చికిత్సలో అనాస్తిషియా - టి.శిల్ప గైనకాలజిస్టు కె.కావ్య,శృతి, తదితర వైద్య బృందం పాల్గొన్నారు. పేషెంట్ పర్వతమ్మ మాట్లాడుతూ తాను కడుపు నొప్పితో చాలా బాధపడేదేనని ఆపరేషన్ తర్వాత తనకు చాలా తేలికగా ఉందని పేర్కొన్నారు. గైనకాలజిస్ట్ కె.కావ్య మాట్లాడుతూ ఇటువంటి సమస్య సామాన్యంగా హార్మోనల్ ఇమ్మ బ్యాలెన్స్ వల్ల వస్తుందని తెలిపారు.

ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరా : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఇబ్బందులేకుండా నిరంతరం తాగనీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. తాగు నీటికి సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపారు. మే నెలకు సంబంధించి 112 గ్రామాలకు, జూన్ నెలకు సంబంధించి 128 గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు అనుమతులు ఇచ్చామన్నారు.అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ ఉమాపతి పాల్గొన్నారు.

టిడిపి కండువాలు వేసి పార్టీలోని ఆహ్వానిస్తున్న బిసి.జనార్ధన్‌రెడ్డి

స్వతంత్ర అభ్యర్థిగా భీంపాగు భాస్కర్ నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కోడుమూరు నియోజకవర్గానికి సామాన్య యువకుడు బీంపోగు భాస్కర్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా పెత్తందారి వర్గాలకు సంబంధించిన వారిదే పెత్తనం ఉంటుందన్నారు. అందుకే సామాన్య దళిత కుటుంబంలో పుట్టినటువంటి తాను ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడంలో పాలక పార్టీలు అనేక వైఫల్యాలు చెందాయన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారు కేవలం రబ్బర్ స్టాంపులుగానే మారుతున్నారని పేర్కొన్నారు. అలాకాకుండా నిస్వార్థమైన సేవ చేసేందుకు ముందుకు వచ్చినటువంటి తనను ఆదరించాలని ఆయన కోరారు.

బిసి ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి టిడిపిలో చేరిక

- కొలిమిగుండ్ల మాజీ ఎంపిటిసి, ఎగ్గోని వాలంటీర్ చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కొలిమిగుండ్ల, సంజామల మండలాల్లోని పలు గ్రామాల నుంచి వైసిపి నాయకులు మంగళవారం టిడిపిలో చేరారు. కొలిమి గుండ్ల మాజీ ఎంపిటిసి తలారి చంద్రశేఖర్, తలారి చంద్రకాంత్, శివరామ కృష్ణ యాదవ్, టీచర్ పుల్లయ్య యాదవ్, బందెల యాకుబ్ తదితర కుటుంబాల కీలక నాయకులు మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో వైసిపిని వీడి టీడీపీ లో చేరారు. అలాగే సంజాముల మండలం ఎగ్గొని గ్రామానికి చెందిన వాలంటీర్ సందింటి ప్రసాద్, వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డి పల్లె, బెలూంగ్రామం, తుమ్మలపెంట గ్రామాలకు చెందిన వైసిపి నాయకులతో పాటు దాదాపు 130 కుటుంబాలు టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఎపిలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చేసుకుందామని కోరారు.

రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

మిద్దె వెంకటేశ్వర్లు నామినేషన్

ప్రజాశక్తి- పత్తికొండ

భారత చైతన్య యువజన పార్టీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థిగా మిద్దె వెంకటేశ్వర్లు అట్టహాసంగా నామినేషన్ వేశారు. మంగళవారం పత్తికొండ పట్టణంలోని అసెంబ్లీ అభ్యర్థి వెంకటేశ్వర్లు నాయకులు కార్యకర్తలు అక్కాచెల్లెమ్మలతో కలిసిఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి గుత్తి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో మిద్దె వెంకటేశ్వర్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నీలపు రామలక్ష్మికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి విజయం సాధిస్తా

నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండో సారి ఎమ్మెల్యేగా విజయంగా సాధిస్తానని నంద్యాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే తన నివాసం నుండి రాజ్‌థియేటర్ వరకు కార్యకర్తలు, అభిమానులతో రోడ్డుషో నిర్వహించారు. అక్కడి నుండి నంద్యాల తహసీల్దార్ కార్యాలయం వరకు రెండు వాహనాల్లో వచ్చి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అభ్యర్థి వెంట ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎపిపిఎస్‌సి మెంబర్ డాక్టర్ నౌమాన్, వైసిపి నాయకులు మల్కిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి, మిద్దె శివరాం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, అడ్వకేట్ రామచంద్రారెడ్డి, నెరవాటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు. అనంతరం శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. టిడిపి అభ్యర్థి నంద్యాల అభివృద్ధికి ఏమి చేశారని ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఫరూక్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు నంద్యాల పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రాబోయేది జగనన్న రాజ్యమని, రెండవసారి ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి పదవిని అధిష్టించ బోతున్నారని జోస్యం చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో నంద్యాలలో మరోసారి వైసిపి జెండా ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి